# గోవిందా... గో...విందా...

ఆర్. శైకాముల

అదొక పార్కు. అది ఇలాంటి, అలాంటి పార్కు కాదండోయ్. ప్రేమజంటలెన్నో కలుసుకునే దివ్య స్థలం. అక్కడ ఎన్నో జంటలు బెంచిమీదనో, చెట్లక్రిందనో, బండరాళ్ళ మీదనో, చాటునో కూర్చుని వున్నాయి. అందులో ఆ చిన్న వేపచెట్టు కింద కూర్చున్నారే వాళ్ళే మన కథలో హీరో, హీరోయిన్.

ప్రస్తుతం వారిద్దరూ ఒకరి మొఖాల్లోకి ఒకరు నిలువుగుడ్లేసుకుని చూస్తూ కూర్చున్నారు. వాళ్లు పార్కుకి వచ్చేటప్పుడు, వెళ్ళేటప్పుడే మాట్లాడుతారు. పార్కులో వున్నంతసేపు ఇలా ఎదురెదురుగా కూర్చుని అలా ఒకరి నొకరు చూసుకుంటారు. అది ఆరాధనో, మత్తో ఏంటో ఎవరికీ తెలియదు.

అక్కడికి వచ్చే లవర్సు కూడా వీళ్ళని విచిత్రంగా చూస్తుంటారు. వచ్చేటప్పుడు లోకాభిరామాయణం గలగలా మాట్లాడుకుంటూ వచ్చేవాళ్ళు, ఆ చెట్టు క్రింద అలా కూర్చోగానే నోరు పడిపోయినట్లు ఏమీ మాట్లాడరు.

ఈ మిస్టరీ ఏంటో అక్కడికొచ్చే జంటలెవరికీ అంతు బట్టలేదు. వాళ్ళు కూర్చున్న చెట్టు మహత్యమేమోనని ఒకరోజు ఈ జంట రాకముందే కొందరు ఆ చెట్టునాశ్రయించారు. అప్పుడు వీళ్ళు బెంచీ మీద కూర్చున్నారు. అయితే అప్పుడు కూడా అదే పరిస్థితి. వీళ్ళని పరీక్షించాలనుకున్న జంటలకి జుట్టు పీక్కోవాలన్నంత తిక్కరేగింది.

అసలు విషయం ఏమిటంటే వాళ్ళిద్దరిలో అబ్బాయిగారు మహా బిడియస్తుడు. బామ్మగారి ఆలనా, పాలనలో పెరిగాడు పాపం. ఇద్దరూ ఫ్రెండ్స్‌లా బయట ఫ్రీగా మాట్లాడుకున్నా, ఈ పార్కుకి వచ్చేసరికి, ఇది లవర్సు పార్క్ అని, మేము లవర్సుమి అని అబ్బాయికి గుర్తొచ్చి, సిగ్గుపడి ఏం మాట్లాడాలో తెలియక నోరుమూసుకుని ఉంటాడు.

పాపం అమ్మాయికి మాట్లాడాలని ఉన్నా మాట్లాడలేకపోతుంది. ముందుగా అబ్బాయే ప్రేమతో మాటలు మొదలెట్టాలని అమ్మాయిగారి వాంఛ. సో, ఈ విధంగా ఇద్దరి మధ్య రెండు నెలలుగా పార్కులో మౌనం రాజ్యమేలుతోంది.

వీళ్ళిద్దరి పరిచయం కూడా విచిత్రంగా జరిగింది. అమ్మాయి స్కూలుకి వెళ్ళాలన్నా, (టీచరుగా పనిచేస్తుందండి) అబ్బాయి ఆఫీసుకు వెళ్ళాలన్నా ఒకే బస్సులో ఎక్కాలి. ఆమె రోజూ అబ్బాయిగారి అమాయకత్వం ఆసరా చేసుకుని, అతన్ని ఆటపట్టించే పిల్లల్ని చూసేది.

స్కూల్ పిల్లలు తమ బ్యాగ్‌లన్నీ అతని వొళ్ళో పెట్టేవారు. ''బరువు కదా అంకుల్. ప్లీజ్ మా స్టాప్ వచ్చేవరకు పెట్టుకోరూ'' అని రిక్వెస్టు చేశారు మొదట్లో. పోనీలే మీరు కూర్చోండి అని లేవబోతే, ''వద్దంకుల్ మీది చాలాదూరం. మాది జస్ట్ రెండు స్టాప్‌ల తర్వాత దిగిపోతాం కూర్చోండి'' అని అంటే అమ్మో! పిల్లలు చాలా మంచివాళ్ళు అని మురిసిపోయాడు.

కాని అతని సంతోషం ఎన్నాళ్ళో నిలువలేదు. బ్యాగులు మోయటం నీ విధి అన్నట్లు పిల్లలు బస్సు ఎక్కిన వెంటనే అతను ఎక్కడ కూర్చున్నాడో చూసి టకటకా గోడకి పిడకల కోసం పేడముద్ద విసిరినట్లు అతని ఒడిలోకి బ్యాగులు విసిరేయడం పరిపాటి అయ్యింది. పది, పదిహేను బ్యాగులు ఒళ్ళో మోస్తూ నవ్వలేక, ఏడవలేక, కాదనలేక, లేవలేక చాలా ఇబ్బంది పడిపోయే వాడు. క్రమేణా పిల్లలు దిగినప్పుడు థాంక్స్ చెప్పడం కూడా మానేశారు.

ఒకరోజు కండక్టర్ టికెట్ కట్ చేసుకుంటూ వస్తున్నాడు. అబ్బాయిగారు పర్సుకోసం జేబులో చేయి పెట్టి స్టన్ అయిపోయాడు. జేబులో పర్సులేదు. సడన్‌గా గుర్తొచ్చింది. ఉదయం స్నానం చేస్తుంటే బామ్మ అడిగింది.

''నాయనా, వెంకట్లు! నీకిష్టమని గోంగూర తీసుకున్నానురా రెండు రూపాయలది. నాదగ్గర చిల్లరలేదు. నీ దగ్గర వుంటే ఇవ్వరా''

''అబ్బా బాత్రూమ్‌లో ఏం వుంటుందే. షర్టు జేబులో పర్సు వుంది. అందులో వుంటాయి చూడు'' అని చెప్పాడు. 'అంటే బామ్మ పర్సుతీసి మళ్లీ జేబులో పెట్టలేదన్న మాట. ఎంత పని చేశావే బామ్మ. ఛ... ఛ... నేను చూడకుండా వచ్చేశాను. ఇప్పుడు ఏం చెయ్యాలి. మనసులో తిట్టుకున్నాడు.

''ఏం సార్ టికెట్‌కి డబ్బుల్లేవా? దిగండి అయితే'' కండక్టర్ నిర్మొహమాటంగా చెప్పాడు. తల కొట్టేసినట్లయింది వెంకట్‌కి. మాకెందుకులే అన్నట్లు ఎవరూ పట్టించుకోలేదు. అదిగో అప్పుడే అమ్మాయిగారు టిక్కెట్టు తీసింది. దానికి అబ్బాయి చాలా చాలా థాంక్స్ చెప్పాడు. మరుసటి రోజు రెండుంపావలా తెచ్చి ఆమె చేతిలో పెట్టి మళ్లీ థాంక్స్ చెప్పుకున్నాడు.

మొదట పరిచయం అలా జరిగింది. ఉదయం వెళ్లినప్పుడు కలిసి వెళ్ళేవారు. సాయంత్రం కలిసి వెళ్ళేవారు. అలా అలా నెమ్మదిగా సాయంత్రాలు ఓ అరగంటసేపు ఈ పార్కుకి రావడం మొదలుపెట్టారు. ఇది ప్లే బాక్ స్టోరీ.

ఆరోజు మాత్రం అమ్మాయే ధైర్యం చేసి మాట్లాడింది.

''వెంకూ ఓ మాట చెప్పాలి''

''పిలిచావా జానీ'' సంబరంగా అడిగాడు.

''ప్లీజ్! అలా పిలవద్దు వెంకూ! ఏ కుక్కపిల్లనో పిలిచినట్లుంటుంది''

''మరి అందరూ పిలిచినట్లు 'జానకీ' అని పిలిస్తే ఏం బాగుంటుంది. అందుకే ముద్దుగా జానీ అని పిలుస్తున్నాను.''

తనేం చెప్పాలనుకుందో గుర్తు వచ్చింది జానకికి ఉరఫ్ జానీకి.

''నాకు ఇంట్లో వేరే సంబంధాలు చూస్తున్నారు వెంకూ!''

''వేరే సంబంధమా! ఎందుకూ...'' విస్మయంగా అడిగాడు.

''ఎందుకేమిటి నాకు పెళ్లి చేయడానికి''

''అదెలా అవుతుందీ నేనుండగా... మన విషయం చెప్పలేదా''

''ఉహూ... చెప్పలేదు. నువ్వు మీ బామ్మకి చెప్పావా?''

''లేదు... నేనూ చెప్పలేదు''

''వద్దు... చెప్పకు. నా పెళ్లి ఎవడితోనో సెటిల్ అయిపోయాకా అప్పుడు బామ్మకి చెప్పు'' ఉక్రోశంగా అంది.

''సారీ జానీ... తప్పు నాదే. ఈరోజు బామ్మతో ఎలాగైనా చెప్పితీరుతాను. త్వరలో మీ ఇంటికి వస్తాము చూడు.


''ప్రామిస్...!''

''ప్రామిస్''

అమ్మయ్య తేలిగ్గా వూపిరి పీల్చుకుంది. ''పద ఇంటికి వెళదాం.'' అని లేచి వెళ్లిపోయారు.

అక్కడున్న లవర్సు అంతా సంతోషపడ్డారు. వాళ్ల మౌనవ్రతం వదలినందుకు.

వెంకట్‌కి ఉన్నది బామ్మ ఒక్కతే. అతని తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. బామ్మ ఎంతో



ముద్దుగా పెంచింది. రమణకి బామ్మంటే చాలా ఇష్టం.

ఇంటికి వస్తూనే, ''బామ్మా నీతో మాట్లాడాలి'' అన్నాడు యమ సీరియస్‌గా.

''రోజూ వాగుతుంటావు కదరా. మళ్లీ కొత్తగా వాగే దేముంది. పద కాళ్లు, చేతులు కడుక్కో. నీకిష్టమైన గుత్తొంకాయ వండాను'' అని వంటింట్లోకి వెళ్లింది.

''ఆ గుత్తొంకాయే!'' అనుకొని పెళ్లిమాట మరిచి పోయాడు. భోజనం పూర్తయ్యాక 'బ్రేవ్' మని తేన్చు తున్నప్పుడు పెళ్లిమాట గుర్తువచ్చింది.

''బామ్మా! కాస్త నామాట వింటావా. చాలా పెద్ద విషయం''

''ఉండరా ఈ ఎంగిలి కంచాలు తీసి వస్తాను''

పక్కమీదికి చేరాడు. బామ్మ పన్లు పూర్తిచేసుకొని వచ్చింది.

''ఏమిట్రా ఏదో మాట్లాడతానన్నావు''

''మరే... మరే'' గుటకలు మింగాడు.

''ఏమిటో చెప్పరా... నాకు నిద్ర వస్తోంది''

''మరే... నేను పెళ్లి చేసుకుంటాను''

''మా నాయనే... ఎంత మంచిమాట చెప్పావురా. వెంటనే మీ మావయ్యకి ఉత్తరం రాస్తాను. పాపం సుబ్బులు కూడా నిన్నే చేసుకుంటానంటోంది'' సంతోషంగా అంది.

''సుబ్బుల్ని నాకు కట్టబెట్టావంటే కాపురం నేను కాదు నువ్వే చేస్తావు'' ఉక్రోషంగా అన్నాడు.

''ఛ... అవేం మాటలురా''

''మరయితే ఏంటి. నేను ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకుందామనుకుంటే, సుబ్బులు గురించి చెప్తావేంటి?''

''ఆ సంగతి ముందే చెప్పి తగలడొచ్చు కదరా పిచ్చి సన్నాసి. ఎవర్రా ఆ అమ్మాయి?''

''మరే... జానకి అని, అదే ఆ రోజు బస్సులో టిక్కెట్టు తీసింది అని చెప్పాను కదా! ఆ అమ్మాయే. ఇదిగో ఫొటో చూడు'' తలగడ కింద వున్న ఫొటో తీసి ఇచ్చాడు.

''నిజంగా బావుందిరా అమ్మాయి. ఏమిటో అనుకు న్నాను సుమా! గడుసు పిండానివే'' మెచ్చుకోలుగా అంది.

''రేపు వాళ్లింటికి వెళ్ళి వాళ్ళ పెద్దలతో మాట్లాడాలి''

''లేడికి లేచిందే పరుగంట. అలాగే నీకూనూ. మంచిరోజు చూసి వెళదాంలే''

''అదికాదు, జానకికి వేరే సంబంధం చూస్తున్నారంట. అందుకే రేపే వెళ్ళాలి. ఆలస్యం చెయ్యకూడదు''

''సరే నీ ఇష్టమేరా!''

మరుసటి రోజు బామ్మా, మనవడు వాళ్ళింటికి వెళ్ళారు. అందరికీ అన్నీ నచ్చాయి. పెళ్లికి ముహూర్తం గురించి చూసారు. ఆ నెలలో పదిరోజుల తర్వాత మంచి ముహూర్తం ఒకటి వుంది. మళ్లీ అది తప్పితే మూడు నెలల వరకూ లేదు. అందుకే తొందరయినా అదే ముహూర్తానికి పెళ్లి నిశ్చయమయి పోయింది.

ఇంటికి వస్తుంటే బామ్మ అంది ''ఒరే వెంకట్లు నువ్వు పెళ్లికి ఒప్పుకుంటే నీ తలనీలాలు తిరుపతి వెంకటేశ్వర స్వామికి ఇస్తానని మొక్కుకున్నానురా. పెళ్లికి ముందే తలనీలాలు ఇవ్వడం మంచిది. ఇద్దరం రేపే తిరుపతి వెళదాం''

అలాగే అన్నాడు వెంకట్ ఉరఫ్ వెంకట్లు.

మరుసటి రోజు ఉదయమే తిరుపతి ప్రయాణమయ్యారు. అక్కడ క్షవరం చేస్తున్న వాళ్ళను, వాళ్ళ చేతిలోని కత్తులను చూసి బిక్కచచ్చి పోయాడు.

''ఆ మంగలికి తిక్కరేగి ఆ కత్తి మెడమీదనో, కడుపులోనో గుచ్చేస్తే...'' ఆ ఆలోచన రాగానే కెవ్వున కేక వేశాడు.

''ఏమైందిరా'' గాబరాగా అడిగింది బామ్మ.

''నేను గుండు చేయించుకోనే... నువ్వే చేయించుకో'' పరుగెత్తాడు.

కాని బామ్మ ''వాడ్ని పట్టుకోండి... పట్టుకోండి'' అని కేకలు వేసింది. అందరూ రమణని దొంగనుకున్నారు. అంతే క్షవరం చేస్తున్న కొంతమంది మంగలి వాళ్ళు, చేయించుకుంటున్న మగవాళ్లు పరుగెత్తి వెళ్లి పట్టుకున్నారు. కొంతమంది ఆడాళ్ళు మెడచుట్టూ కొంగు కప్పుకుని దూరంగా జరిగారు.


''ఏవమ్మా! వీడేం దొంగతనం చేశాడు'' అడిగాడో పెద్దమనిషి.

''నా బొంద! వాడో పిరికి సన్నాసి. దొంగతనం చెయ్యగలడా! నా మనవడే బాబు. స్వామికి తలనీలాలు ఇవ్వనని పారిపోతున్నాడు''

''దొంగకాదా'' అని కాస్తంత నిరాశతో అతన్ని విడిచిపెట్టారు. రమణ కాలర్ పట్టుకున్న పెద్దమనిషి తల తడుముకున్నాడు. సగం వరకు గుండు గీసి వుంది. సగంలోనే దొంగ అనగానే పరుగెత్తుకొచ్చాడు. ఆ హడావిడిలో మంగలి కత్తి నెత్తిమీద పెద్ద గాటు పెట్టింది. అతను తన కోపాన్ని అణచుకుంటూ వెళ్ళి పోయాడు.

ఒక ముసలాయన ''తప్పునాయనా! స్వామికి కోపం వస్తే, నీవనుకున్నది జయప్రదంగా జరగదు.

## ఆహా.. ఏమి కథలు..



'మెజీషియన్'గా నటిస్తున్న ఓ క్రేజీ సినిమాలో బాలు క్యారెక్టర్ అద్భుతంగా వుంటుందండోయ్! షూటింగ్ అంతా అమెరికాలో నేనట. అంతేకాదు, ఇంతవరకూ ఏ సినిమాలోనూ లేని గ్రాఫిక్స్ వుంటాయి ఇందులో. తమిళ్‌లోనూ, తెలుగులోనూ ఒకేసారి రిలీజుకానున్న ఈ చిత్రం అఖండ విజయం సాధిస్తుందనేది బాలుగారి అభిప్రాయం. సో, బాలూ! బీహేపీ.

## అవునవును...

★ వినోద్‌కుమార్‌గారూ! ఆమధ్య తెరమరుగయ్యారు కదా?

అవును కదా!

★ మళ్ళీ ఛాన్స్ దొరికినట్టుందీ?

అవునూ.. అవునూ...

★ మరి హేపీనా?

అవునవును.

ఏమిటో ఈయనన్నిటికీ ఒకే సమాధానం చెప్పేస్తున్నారు. గుడ్‌బై చెప్పేద్దాం!

- విరాజి

బుద్ధిగా మీ బామ్మ చెప్పినట్లు చెయ్యి''

ఆ మాటలు రమణమీద పనిచేశాయి. బుద్ధిగా కూర్చున్నాడు. కత్తి తలపై నాట్యం చేస్తున్నంత సేపు గుండె బితుకు బితుకు మంటూనే ఉంది.

''సుబ్బరంగా ఒక్క వెంట్రుక లేకుండా చూడునాయనా'' అంది మంగలిని ఉద్దేశించి బామ్మ.

తలస్నానం చేసి వచ్చాక ''ఒరే నీ గుండు ఎంత ముద్దొస్తుందిరా'' అని బామ్మ అంటే మురిసిపోయాడు. దైవ దర్శనం చేసుకున్నాక ఇద్దరూ తిరుగు ప్రయాణం అయ్యారు. ఆ సాయంత్రం పార్కుకి వెళ్ళాడు. చెట్టుక్రింద కూర్చుని వుంది జానకి.

''హాయ్ జానీ'' పిల్చాడు.

''ఈడియట్, ఎవరు నువ్వు'' అంది కోపంగా.

''నేను జానీ! వెంకట్‌ని'' అన్నాడు బిక్కమొహంతో.

''నువ్వా'' కెవ్వున అరిచింది. చుట్టూ ఉన్నవాళ్ళు కూడా ఉలిక్కిపడ్డారు.

''ఈ గుండూ... అది... ఏమిటిది'' ఆశ్చర్యంగా అడిగింది.

''మా బామ్మ- నేను పెళ్లికి ఒప్పుకుంటే నా జుట్టు ఇస్తానని మొక్కు కుందట. అందుకే తిరుపతి వెళ్లి వచ్చాము'' సంతోషంగా చెబుతున్నాడు.

''మీ బామ్మ మొక్కు మండిపోను'' కోపంగా అంది.

''ఏమైంది. మా బామ్మ ఏం చేసింది'' అయోమయంగా అడిగాడు.

''నీ మొహం అద్దంలో చూసుకొన్నావా! నీ గుండు ఎంత వికారంగా వుందో తెలుసా. రెండు రోజులుగా నువ్వు రాకపోతే ఎంతో భయపడ్డాను. ఇదా సంగతి''

''ఇప్పుడేమయింది'' అమాయకంగా అడిగాడు.

''పెళ్లికి వారం రోజులుంది. నీ అవతారం ఇలా. మనపెళ్లి ఫొటోలో ఇలా గుండుతో పడితే, ఛీ ఛీ చూడడానికే అసహ్యంగా వుంటుంది'' మొఖం ఎబ్బెట్టుగా పెడుతూ అంది.

''ఏం చెయ్యాలిప్పుడు'' కంగారుగా అడిగాడు.

ఇద్దరూ చాలాసేపు ఆలోచించారు. తర్వాత జానకి అంది, ''ఒక పని చెయ్యి. నీకు సరిపడా 'విగ్' కొన్నాళ్ళ వరకు అద్దెకు తీసుకో''

ఆమె సలహా నచ్చింది. అలాగే అని బుద్ధిగా తలూపాడు. జానకి వెంటనే ఇంటికి వెళ్లిపోయింది.

ఇంటికి వచ్చిన వెంకట్‌ని చూసి ''ఆ జుట్టేమిట్రా'' ఆశ్చర్యంగా అడిగింది బామ్మ.

''విగ్ బామ్మా. పెళ్లిఫొటోలో నా గుండు పడితే బాగోదని విగ్ తీసుకోమని జానకి చెప్పింది''

''నిజంగా జానకి తెలివైనదిరా'' నేనా




మాత్రం ఆలోచించలేక పోయాను. పెళ్లిఫోటోలు కల కాలం గుర్తుండేవి. పోన్లే విగ్గు కొనుక్కుని మంచిపనే చేశావు''

పెళ్లి పన్లు చకచకా జరిగిపోతున్నాయి. బంధువులు అందరూ వచ్చారు. పెళ్లికూడా అయిపోయింది.

ఆ రాత్రి శోభనం మంచం మీద ఠీవిగా పడుకున్నాడు వెంకట్. జానకి పాల గ్లాస్‌తో లోపలికి వచ్చింది. తల దించుకొని నేల చూపులు చూస్తోంది.

వెంకట్ దగ్గరగా వెళ్ళి ''రా జానీ'' అని మత్తుగా పిలిచాడు. ''నీకెన్నిసార్లు చెప్పాలి అలా పిలవొద్దని'' తలఎత్తి కోపంగా అంటున్న జానకి వెంకట్‌ని చూసి కెవ్వున కేక వేసింది.

''ఏమైంది?'' గాబరాగా అడిగాడు.

''నీ విగ్ ఏది''

''ఓ అదా... వారం రోజులకి అద్దెకి తీసుకున్నాను. సాయంత్రమే ఇచ్చేశాను'' అన్నాడు తాపీగా.

''అది లేకపోతే నీ మొఖం చూడలేను. నీ గుండు పరమ అసహ్యంగా వుంది. నీ జుట్టు పెరగడానికి ఎన్ని రోజులు పడుతుంది?''

''సుమారు రెండు నెలలు పట్టొచ్చు''

''చూడు వెంకూ, అందమైన నీ ఉంగరాల జుట్టు లేకుండా నీవైపు చూడలేను. ఈ గుండును చూస్తుంటే నాకు కడుపులో దేవినట్లుంది. జుట్టు పెరిగిన తర్వాతే ఈ ఇంటికి వస్తాను''

''జానకీ అంత పని చెయ్యకు'' అని ఎన్ని చెబుతున్నా వినకుండా విసురుగా గది తలుపులు తీసుకుని బయటికి వచ్చింది.

శోభనం గదిలో కువకువలు, గుసగుసలు వినిపించక, పెద్ద అరుపులు వినిపించడంతో అందరూ ఆ గదివైపే ఆశ్చర్యంగా చూస్తున్నారు.

''ఏమైందిరా! జానకి ఎందుకు వెళ్లిపోయింది?'' బామ్మ అడిగింది.

''మరి ఈ గుండుని చూస్తే వెగటు వస్తుందట. వెళ్లిపోయింది'' దాదాపు ఏడుస్తున్నట్లుగానే అన్నాడు.

''అదేమిట్రా మరీ విడ్డూరంగా వుంది. ముద్దొచ్చే గుండుని చూస్తే అసహ్యమా?''

''అందుకే అన్నారు వదినా. పోనీలే పాపం అని పెళ్లి చేస్తే, బోడిగుండని వదిలేసిందంట. అలా వుంది'' బంధువులామె అంది బుగ్గలు నొక్కుకుంటూ.

''మరి ఇప్పుడే ఇలా అయితే, ఇంకెప్పుడైనా గుండు చేయించుకుంటే ఎలారా?'' అంది బామ్మ.

''మళ్లీ ఇంకోసారా... ఛస్తే చేయించుకోను''

''అదేమిట్రా నీకు ముందుగా మగపిల్లాడు పుడితే ముగ్గరి తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నానురా''

''వామ్మో ఎంత పనిచేశావు బామ్మా! తరువాత సంగతి చూడొచ్చు''

తను మాత్రం జుట్టు తొందరగా పెరిగేందుకు మందేమైనా వుందేమోనని బజారులోకి పరిగెత్తాడు. కాని ఆటైములో షాపులన్నీ మూసేస్తారని మర్చిపోయాడు పూర్ బోడిగుండు వెంకట్ ఉరఫ్ వెంకట్లు.

★